

యువతకు ఉపాధే లక్ష్యం


మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి



# ఇండియా కూటమితోనే రాజ్యాంగ పరిరక్షణ

సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ




మెయిన్‌లో...

# రఘువీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సిపిఐ బలపర్చిన నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి కోరారు. పట్టణంలోని భాస్కర్ టాకీస్ అడ్డా, కూరగాయల మార్కెట్ షాపులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్ రెడ్డిని ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ గెలుపుతో వివిధ పథకాలు అమలు జరుగుతాయన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కార్మిక కర్షక సంక్షేమం ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సమితి నాయకులు విశ్వనాధుల లెనిన్ బాబు, ఎస్‌కె.మదార్, ఎండి యూసూఫ్, వీరయ్య, కోటేష్, విజయ్ రెడ్డి, గిరి, సుజాత, కౌసల్య నాయక్, గంగా భవాని, హరిక, ఏఐటియుసి నాయకులు యాదయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులు, సామాగ్రి రక్షణకు కేంద్ర బలగాలు

**జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే**



**ప్రజాపక్షం/సూర్యాపేట :** పార్లమెంట్ ఎన్నికల అధికారులు, సామాగ్రికి రక్షణ కల్పించడం కేంద్ర బలగాల ముఖ్య విధి అని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కేంద్ర సాయుధ సిబ్బందితో కోదాడ, హుజూర్‌నగర్, మేళ్ళచెరువు మండల కేంద్రాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల రోజు విధులపై కేంద్ర హబలగాల సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. స్థానిక పోలీసులకు సహాయ సహకారులు అందిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ విధులు నిర్వర్తించే పోలింగ్ అధికారులకు, సామాగ్రికి రక్షఅమ కల్పించడం వారి ముఖ్య విధి అన్నారు. పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్లవద్దని తెలిపారు. ఏదైన సమస్య వస్తే రూట్ మొబైల్, ట్రైకింగ్ ఫోర్స్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రంకు 100 మీటర్ల పరిధిలో ఓటరు కానివారిని రానియ్యవద్దని, ఓటు వేసినవ ఆరిని పంపించాలని సూచించారు. ప్లకార్డ్స్, పార్టీ గుర్తులు, జెండాలు లేకుండా చూడాలని సూచించారు. పోలింగ్ పూర్తి అయ్యే వరకు కేంద్రాలను పదలకుండ పని చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, స్థానిక సిఐలు రజిత రెడ్డి, చారమంద రాజు, ఎస్‌ఐలు, సెంటర్లో ఫోర్స్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ముగిసిన ప్రచార హోరు.. మొదలైన ప్రలోభాల జోరు...

**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి :** ఎన్నికల నిబంధనల ప్రకారం శనివారం సాయంత్రం ఐదు గంటలకు అన్ని పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచార హోరును ముగించారు. ఎలాగైనా ఓటరును ప్రసన్నం చేసుకుని ఎన్నికల పోరులో గెలిచి సత్తా చాటాలని చాప కింద నీరులా ప్రలోభాల జోరు మొదలైంది. గత కొన్ని నెలల నుంచి ప్లెక్సీలతో, కరపత్రాలతో గల్లి గల్లిలో ఇంటింటి ప్రచారంలో రథాలపై లౌడ్ స్పీకర్లతో ఉపన్యాసాలతో దద్దరిల్లిన ప్రచారం నిన్న సాయంత్రం నుండి ఒక్కసారిగా స్తబ్దుగా మారిపోయింది. ప్రశాంత వాతావరణం నెలకొంది. పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు రహస్య ప్రచారాల పర్వానికి తెరలేపుతూ ఓటరును ఆకర్షించే పని ముమ్మరం చేశారు. అభ్యర్థులు ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేసినప్పటికీ అంతుచిక్కని ఓటరు నాడిని తెలుసుకోలేక తలమునకలై ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటినుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన దరిమిలా అన్ని పార్టీల టికెట్ ఆశావహులు తమదైన మార్కుతో ప్రచార రథాలను సిద్ధం చేసుకుని లీడర్లు ఆయా పార్టీల దుమ్ము రేపే పాటలతో ప్రచారాన్ని మొదలుపెట్టారు. అన్ని పార్టీల అధిష్టానాలు అభ్యర్థులకు టికెట్లను కన్ఫామ్ చేయగానే ప్రచారాన్ని పోరెత్తించారు. గల్లీ లీడర్ నుంచి మొదలుకొని జిల్లా రాష్ట్ర అధినాయకుల వరకు అందరూ కూడా గెలుపు ప్రచారాలలో మునిగిపోయారు. ఆయా పార్టీల వారు శక్తి వంచన లేకుండా మేనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అసలు ఆట నేడు రేపే. ఓటరు ఎవరి వైపు మొగ్గు చూపుతారో ఎవరికి ఓటు వేస్తారో ఎవరు గెలుస్తారో ఎవరు జెండా పాతుతారో చూడాలి మరి.

# పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి

**కలెక్టర్ హనుమంతు కె.జెండగే**



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** పార్లమెంటు ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే చెప్పారు. ఈ నెల 13వ తేదీన ఓటు హక్కు ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసంధర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఈనెల 13వ తేదీన పోలింగ్ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని చెప్పారు. కేంద్ర ఎన్నికల కమీషన్ పోలింగ్ సమయం ఒక గంట పొడిగించిందని, సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేయవచ్చని తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు వేయాలని, ఓటింగ్ శాతం పెరగడానికి సహకరించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ తరువాయి 2లో

# కూటమి గెలిస్తేనే ప్రజాపాలన

ఎమ్మెల్యే
కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సిపిఐ జిల్లా కార్యదర్శి
నెల్లికంటి సత్యం



మెయిన్‌లో...

## గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



**ప్రజాపక్షం/నాంపల్లి :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కొరకు స్థానిక ఎంఎల్‌ఎ రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిపి పూల వెంకటయ్య ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడవాలన్న ఇందిరమ్మ ఇండ్లు రావాలన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రజిని వెంకన్నగౌడ్, జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి, పెద్దిరెడ్డి రాజు, సంజీవరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ వెంకన్నగౌడ్, గోవర్ధన్ యాదగిరి, శివ, మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కే లక్ష్మణాపురం గ్రామస్తుల మద్దతు

**ప్రజాపక్షం/నాంపల్లి :** కాంగ్రెస్ పార్టీకే తమ ఓటు అని నాంపల్లి మండలం లక్ష్మణాపురం గ్రామస్థులు నిర్ణయించుకున్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామస్థులు సభ ఏర్పాటుచేసుకొని మునుగోడు ఎంఎల్‌ఎ రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం గ్రామ సమస్యలను పరిష్కారిస్తారని ఆశిస్తూ గ్రామస్థులంతా భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, వెంకటయ్య, అంజయ్య, శ్రీను, సంజీవరెడ్డి, లింగయ్య, రాజు, శంకర్, బిక్య, మల్లయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రకుమార్ తండ్రి మృతి బాధాకరం

**ప్రజాపక్షం/దేవరకొండ :** నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఎ రమావత్ రవీంద్రకుమార్ తండ్రి రమావత్ కనిలాల్ నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కనిలాల్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మతతత్వ బిజెపిని ఓడించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** దేశంలో మతతత్వ రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న బిజెపిని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి కోరారు. నల్లగొండ పట్టణంలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ బి టీంగా పని చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, కార్యదర్శి క్రాంతి కుమార్, విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీరావత్ వీర నాయక్, పగిలి ఆంజనేయులు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే బిజెపిని ఓడించాలి

**ప్రజాపక్షం/గుర్రంపోడు :** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ గుర్రంపోడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం చేపూరి నరసింహ చారి భవన్‌లో జరిగింది. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నిరుద్యోగం అవినీతి పరిష్కరించకుండా దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటీకరణ చేస్తూ రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి ఈ దేశాన్ని ఆదానీ అంబానీలకు దేశ సంపదను దోచుపెడుతున్న కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు.రాజ్యాంగాన్ని మార్చాలని ఎస్సీ ఎస్టీలకు బీసీలకు అందుతున్న రిజర్వేషన్ ఎత్తివేసే కుట్ర బిజెపి పన్నుతున్నదని తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కూడా జాతీయ హోదా కల్పించలేదని అన్నారు.టిఆర్ఎస్ గత పది సంవత్సరాలుగా పరిపాలించి నల్లగొండ జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా ఎస్ఎల్బీసీ గాని డిండి ఎత్తిపోతల పథకం గాని పూర్తి చేయకుండా కాలయాపన చేసి ఇవ్వాళా ప్రజల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ ను ఓడించాలని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వాదాన్ని రక్షించే నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఆర్ అంజచారి,మండల కార్యదర్శి రేపాక లక్ష్మీపతి, మాజీ జెడ్పిటిసి బి వెంకటయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఎస్కే మదార్, రామకృష్ణారెడ్డి,ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం పరిశీలన




**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్నికల సామాగ్రి పంపిణి స్వీకరణలో ఏర్పాట్లను ఆర్డీవో, ఆర్‌వో శ్రీనివాస్‌రావు శనివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని 264 పోలింగ్ కేంద్రాలకుగాను ఈవీఎం, వీవీ ప్యాట్లు, ఇతర సామాగ్రిని తీసుకెళ్లేందుకు వచ్చే 1250 మంది ప్రొసీడింగ్ అధికారులు, పోలింగ్ ఆఫీసర్లు, ఓపీలు, 50 మంది మైక్రో అబ్జర్వర్లు, 30మంది రూట్ ఆఫీసర్లు, 17 సెక్టోరల్ ఆఫీసర్లు కూర్చొనే విధంగా కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక చికిత్స కేంద్ర, వైద్యారోగ్య శాఖ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులకు హాజరయ్యే పోలీస్ అధికారులకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో హోంఓటింగ్‌లో 363 మంది 85 ఏండ్లు వృద్ధులు, వికలాంగులు పాల్గొనాల్సి ఉండగా 33 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2545 మందికిగాను 2395 మంది వినియోగించుకున్నారని అన్నారు. నేడు సామాగ్రిపంపిణి, కేంద్రాలకు చేర్చే విషయంపై సెక్టార్ ఆఫీసర్లకు దిశానిర్దేశం చేశామని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్లు హరిబాబు, సురేష్, జవహర్‌లాల్, శ్రీనివాస్‌శర్మ, ఆర్‌ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, శ్యామ్‌లు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు



**ప్రజాపక్షం/నల్లగొండ :** ఈ నెల 13 పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా,ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్‌పి చందనా దీప్తి తెలిపారు. జిల్లాలో శాంతియుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 9 మంది డిఎస్పీలు,37 మంది సిఐలు,84 మంది ఎస్ఐలతో కలిపి మొత్తం 3000 మంది సిబ్బంది, 7 కంపెనీల కేంద్ర బలగాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటితో పాటు 5 ప్లాటున్ల టిఎస్ఎస్‌పి సిబ్బంది,పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 313 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇక్కడ కేంద్ర పారా మిలటరీ బలగాల ద్వారా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకావాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా ఈ సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా 5 గురు కంటే ఎక్కువ తిరగరాదన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టే డబ్బు,మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి విజిల్ యాప్ లో అప్ లోడ్ చేయుట కానీ డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సెగ్మెంట్లకు సంబంధించి 2141 పోలింగ్ కేంద్రాలు 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 18 లక్షల 8 వేల 585 ఓటర్లు ఉన్నారని అన్నారు.ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎస్ఎస్ టి,విఎస్ టి,వివిటి,ఎఫ్ ఎస్ ఎల్ ఎఫ్ టి 58 టీములు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నిబంధనలను పర్యవేక్షిస్తున్నాయని చెప్పారు. మొత్తం 245 సెక్టార్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ఒక సెక్టార్ అధికారి 10 నుండి 12 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఓటర్లకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ చాలా ముఖ్యమైన అంశమని, స్లిప్ లో వారి పోలింగ్ కేంద్రం పేరు, సంఖ్య, వారి ఓటరు వరుస సంఖ్య, ఓటరు గైడ్ ఉంటాయని, అవి ఓటరుకు సహాయకారిగా ఉంటాయని తెలియచేస్తూ ఇప్పటి వరకు 99.30 శాతం స్లిప్పులు ఇంటింటికి తెరిగి పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వచ్చే ఫిర్యాదులను పరిశీలిస్తామని, పోలింగ్ కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ గా పరిగణించి ప్రచార కార్యక్రమాలపై, లౌడ్ స్పీకర్లపై నిషేధం ఉంటుందని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

## రఘువీర్‌రెడ్డి గెలుపుకై సిపిఐ, కాంగ్రెస్ ముమ్మర ప్రచారం



**ప్రజాపక్షం/డిండి :** సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపుకై శనివారం డిండి మండలంలోని ఖానాపూర్, తౌక్లాపూర్, డిండి, గోనబోయినపల్లి, టి. గౌరారం, పెద్దతండా గ్రామాలలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ముమ్మరంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుపై ఓటు వేసి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, కాషన్న, నాగేశ్వర్, చక్రి, నవీన్, మల్లేష్, శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మణ్, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు భారీగా పెరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గత వారం రోజుల నుంచి వివిధ పార్టీలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిరోజు వందలాది మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పలువురు ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు, కార్యకర్తలు హస్తం కండువాలు కప్పుకున్నారు.
శనివారం రసూల్ పురం, ఖాజీరామారం, కొత్తపల్లి, చందనపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య సమక్షంలో పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రసూల్ పురం గ్రామ మాజీ సర్పంచ్ గుండెబోయిన వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్క సైదిరెడ్డి, గుండబోయిన శ్రీనివాస్, చిన్న సైదులు గోలి సైదులు, ఖాజీరామారావు మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డి గెలుపు ఖాయం...

**ప్రజాఫక్షం/దేవరకొండ :** రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కమలాపుర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి, సినియర్ నాయకులు రుక్మారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, ఎంపిపి జాన్‌యాదవ్, వెంకటయ్యగౌడ్, కృష్ణయ్య, బాలనారాయణ, టిపిసిసి నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బాలు, పద్మయాదయ్య, గ్రామశాఖ, నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చామల గెలుపు కోసం ముమ్మర ప్రచారం

**ప్రజాపక్షం/చండూరు :** మండల పరిధిలోని ఇడికూడ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఎంఎల్‌ఎ రాజగోపాల్‌రెడ్డి పిలుపు మేరకు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇడికూడ గ్రామం అన్ని రంగాలలో అబివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ ఘని, కడారి లక్ష్మణ్ యాదవ్, పంతంగి గిరిగౌడ్, వీరమల్ల ప్రేమ్‌దాస్ , గణేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో శనివారం రోజు విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నల్లగొండ శ్రీను, గరిగంటి శంకర్,బోడ విజయ్ కుమార్, బోడ దానయ్య, వరికుప్పల రవి, ఉబ్బలి వెంకన్న, గోనె రవీందర్ రెడ్డి, బండారు శివాజీ, నిమ్మన గోటి ఉపేందర్, వరికుప్పల శంకర్, నల్లగొండ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన 20 కుటుంబాలు

**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన వాన రాసి బొందయ్య, వానరాశి బక్కయ్య, వానరాశి మహేష్, కడమంచి నగేష్, కడమంచి వెంకన్న, కడమంచి శ్రీను వానరాశి నరేంద్ర, పస్తం గిరిబాబు, వానరాశి మచ్చగిరి తో పాటు 20 కుటుంబాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీని వీడి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, అన్నెబోయిన సుధాకర్ ,అడ్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు భూపతి అంజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నిమ్మల కృష్ణయ్య , మిర్యాల భాస్కర్, వానరాశి వెంకన్న , వేముల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి గెలుపు కోసం కూతురు ప్రచారం



**ప్రజాపక్షం/చండూరు :** భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేషం గెలుపు కోసం శనివారం చండూరు మున్సిపాలిటీలో క్యామ మల్లేష్ కూతురు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లను కలిసి తెలంగాణ అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్త పాటి సతీష్ , మహిళ అధ్యక్షురాలు సువర్ణ , పున్న సైదులు, గండూరి నగేష్, జొగ్రీగల వెంకన్న, కట్ట అంజయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారహోరు

**ప్రజాపక్షం/నందికొండ :** తెలంగాణలో ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. అయితే నాగార్జునసాగర్ నియోజకవర్గంలో శనివారం ప్రచారానికి చివరి రోజు కావడంతో ప్రధాన రాజకీయ పార్టీల తో పాటు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారంలో తమ జోరును పెంచారు . ముఖ్యంగా కాంగ్రెస్ తమ హస్త లాఘవాన్ని ప్రదర్శిస్తూ ప్రజల మధ్యకు దూసుకుపోతే,బిఆర్ఎస్ చివరి రోజు తమ కారు స్పీడును పెంచింది. ఎంత ప్రచారం చేసినా శనివారం ఒక్కరోజే ప్రచారానికి సమయం ఉండటంతో, ఇన్ని రోజులు ప్రచారం చేసింది ఒక ఎత్తైతే శనివారం చేసిన ప్రచారం ప్రత్యేకతను సంతరించుకుంది.అటు ఎంపి స్థానాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్, బిఆర్ ఎస్‌లు తాపత్రయ పడుతూ ఉంటే ఇద్దరినీ కాదని తమ గెలుపు కోసం ఇండిపెండెంట్లు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు . గత కొన్ని రోజులుగా తమ తమ అభ్యర్థుల తరపున అగ్రనేతలు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ ఎవరికి వారు హామీలతో ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి





ప్రయత్నించారు. శనివారం సాయంత్రం 5 గంటల తర్వాత ఇక మైక్‌సెట్లు, లౌడ్‌స్పీకర్లు మూగపోయాయి ర్యాలీలు, రోడ్ షోలకు తెరపడింది . మే 13న ఓట్లరు ఆయా పార్టీల అభ్యర్థుల తలరాతను నిర్ధేశించనున్నారు.పార్లమెంట్ కు ఈ నెల 13న ఎన్నికలు జరిగితే జూన్ 4న ఫలితాలు రానున్నాయి. దీనితో ప్రజలు ఎలాంటి ఫలితం ఇస్తారనే విషయమై ప్రతి ఒక్కరికి తీవ్ర ఉత్కంఠత నెలకొంది. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల కప్పదాట్లతో కలవరపడినా విజయం తమనే వరిస్తుందని ధీమాతో ఉండగా, కాంగ్రెస్

## రఘువీర్‌రెడ్డి గెలుపుకై సిపిఐ విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపుకు కాంక్షిస్తూ శనివారం సీపీఐ నాయకులు, కార్యకర్తలు మండలంలోని జంకు తండా, ఇండస్ట్రీయల్ ఏరియాలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించలేక మోసగించిందన్నారు. తిరిగి ఓట్లు అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజల మధ్య మత విభేదాలను సృష్టించడమే బీజేపీ లక్ష్యమన్నారు. మతోన్మాద ముసుగులో దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి మోది కంకణం కట్టుకున్నారని అన్నారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు దాసర్ల దుర్గమ్మ, సైదమ్మ, కొండపల్లి భిక్షానాయక్, కోటమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో కాంగ్రేస్ శ్రేణుల భారీ బైక్‌ర్యాలీ



**ప్రజాపక్షం/చండూరు :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం చండూరు మున్సిపల్ పట్టణంలో కాంగ్రేస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. చండూరు చౌరస్తా నుండి అంగడిపేట, ఎస్‌బిఐ బ్యాంక్ , బస్టాండ్ , కస్తాల ఎక్స్ రోడ్ మీదుగా సెంటర్ వరకు సుమారు 250 బైక్‌లతో భారీ ర్యాలీని నిర్వహించారు. కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, నల్లగంటి మల్లేషం, కలిమికొండ జనార్ధన్,భీమనపల్లి శేఖర్, పున్న ధర్మేందర్, మంచుకొండ సంజయ్, భూతరాజు దశరథ,భూతరాజు వేణు, కొండ్రెడ్డి యాదయ్య, గండూరి జనార్ధన్, సంకోజు బ్రహ్మం, కల్లెట్ల మారయ్య, కారింగు రాంమూర్తి , సిపిఐ నాయకులు దోటి వెంకన్న, జెల్ల శ్రీను, బెల్లంకొండ శేఖర్, నల్ల సత్యం, ఇరిగి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బూరను భారీ మెజారిటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/చండూరు :** భువనగిరి పార్లమెంట్ స్థానం చుండి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి ఓ బీసీ మోర్చ చండూరు మండల అధ్యక్షుడు మాదగోని వెంకన్న గౌడ్ కోరారు. బూర నర్సయ్య గౌడ్ విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలోని గొల్లగూడెంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదగోని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ మృదు స్వభావిగా ఉంటూ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో గతంలో భువనగిరి ఎంపీగా ఉండి ఈ నియోజకవర్గానికి 9వేల కోట్ల నిధులతో నవరత్నాలు, ఎయిమ్స్ వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకొచ్చాడని అన్నారు. నియోజకవర్గం ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే బిసి బిడ్డ,బడుగు బలహీన వర్గాల నేత బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బందికి రాండమైజేషన్

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో పోలింగ్ సిబ్బంది ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది. పోలింగ్ సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయిస్తూ నిర్వహించిన రాండమైజేషన్ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు ,నల్గొండ ఆర్డిఓ, ఏఆర్ఓ రవికుమార్, హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్, సూర్యనారాయణ, వేణుమాధవ్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## బైకు షోరూంలో అగ్ని ప్రమాదం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల టివిఎస్ బైకు షోరూంలో శనివారం షాట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. షోరూంలో ఉన్న కొత్త ద్విచక్ర వాహనాలు కాలి బూడిదయ్యాయి. ఒకేసారి దట్టమైన పొగలు రావడంతో ఆ ప్రాంత ప్రజలంతా భయాందోళనలతో పరుగులు తీశారు. అగ్నిమాపక వాహనాలకు ఫోన్ చేయగా సంఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. సుమారు 4 గంటలకు పైగానే శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికి హాని జరగకపోయినప్పటికీ భారీగానే నష్టం వాటిల్లినట్లు నల్లగొండ డిఎస్‌పి కె.శివరాంరెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/ మాడుగులపల్లి :** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాడుగుల పల్లి మండలంలోని తోపుచెర్ల, పుచ్చకాయల గూడెం గ్రామాల నుండి మూడో వార్డ్ నెంబర్ సర్దార్, రెడ్ల శ్రీనివాస్ రెడ్డి, పాస్టర్ రాము పోరెడ్డి కోటిరెడ్డి పలువురు బి ఆర్ ఎస్ పార్టీ వీడికాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్‌లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన మెజార్టీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీ వచ్చేలా అత్యధిక ఓటింగ్ పోల్ అయ్యేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు.

## రఘువీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జనసాగర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఇండియా కూటమి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు కున్ రెడ్డి నాగిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాగార్జున సాగర్ అధ్యక్షులు, కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు పాల్గొన్నారు.ఈ దర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ కంపెనీలకు అమ్మేసి, కార్పొరేట్ పన్నులను తగ్గిస్తూ, సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తూ, రైతు వ్యతిరేక చట్టాలను, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ ప్రజా వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిన బిజెపికి ఏమాత్రం తీసిపోని పార్టీగా ఉన్న ఉన్న బిఆర్ ఎస్ పార్టీ వీటిని ఓడించి ఇండియా కూటమి పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరా రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు బషీర్, బత్తుల గోవిందు బండారి వెంకటేశ్వర్లు,యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపు కోరుతూ ప్రచారం



**ప్రజాపక్షం/గుండాల :** సిపిఐ బలపరిచిన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని మోడీ గద్దె దించాలని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సంక్షేమ పథకాలు పొందాలని ఆయన తెలిపారు. ప్రజలకు కేంద్రం చేస్తున్న నిర్వాకాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలకు ప్రజల మద్దతు సంపూర్ణంగా లభించిందని అదే తరుణంలో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సత్యనారాయణ చారి, జంగయ్య, స్వామి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుడికి వీల్‌చైర్ అందజేత

**ప్రజాపక్షం/చిట్యాల :** రోడ్డు ప్రమాదానికి గురై కాలు కోల్పోయిన బాధితుడికి రోటరీ క్లబ్ వారు శనివారం వీల్ చైర్‌ను అందజేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన పాల భిక్షం ఇటీవల జాతీయ రహదారిపై జరిగిని రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోయి దీనస్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న రోటరీ క్లబ్ రెండవ జోన్ న్యూక్లబ్ డెవలప్‌మెంట్ చైర్మన్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సహకారంతో క్లబ్ పట్టణ అధ్యక్షులు గుండెబోయిన సైదులు భిక్షంకు వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఎడ్ల శ్రీశైలం, సభ్యులు కడారి సత్యనారాయణ, శివసాయి, కసిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బలగాల సిబ్బందికి సలహాలు

## జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే



**ప్రజాపక్షం/చింతలపాలెం(మేళ్లచెర్వు):** ఎన్నికల అధికారులు, సామాగ్రికి రక్షణ కల్పించడం కేంద్ర బలగాల ముఖ్య విధి అని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.ఈ నెల 13న జరగున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మేళ్లచెర్వు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎన్నికల రోజు విధులపై,కేంద్ర బలగాల సిబ్బందికి ,సలహాలు, సూచనలను జిల్లా ఎస్పీ అందచేశారు.ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ స్థానిక పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్లవద్దని, ఏదైనా సమస్యలు వస్తే రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలింగ్ సెంటర్ వద్ద వంద మీటర్ల పరిధిలో ఓటర్లను తప్ప ఇతరులను రానివ్వకూడదని, ఓటువేసే వారిని పంపించాలన్నారు.ప్లకార్డ్స్,పార్టీ గుర్తులు,జెండాలు లేకుండా చూడాలని కేంద్ర బలగాలకు సూచించారు. పోలింగ్ పూర్తి అయ్యే వరకు పోలింగ్ కేంద్రాలు వదలకూడదని బాగా పనిచేయాలన్నారు.టెస్ట్ కాల్స్ వస్తాయి,ఫిర్యాదులపై స్పందించే సమయాన్ని నమోదు చేస్తారన్నారు. స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది,రూట్ మొబైల్స్ స్థానిక సిఐ,ఎస్ఐలకు అనుబంధంగా పనిచేయాలని ఎస్పీ తెలిపారు.గుర్తింపు కార్డ్స్ లేని వారిని, అనుమతి కార్డ్స్ లేనివారిని పోలింగ్ కేంద్రాల వద్దకు అనుమతించవద్దని తెలిపారు.సమావేశం నందు అదనపు ఎస్పీ నాగేశ్వరరావు,డియస్పీ శ్రీధర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ వీర రాఘవులు, సిఐలు రజితరెడ్డి, చరమందరాజు, ఎస్ఐ పరమేష్, సెంట్రల్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చింతమళ్ళ రమేష్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ రాష్ట్ర వైస్ చైర్మన్, మాజీ జెడ్‌పిటిసి చింతమళ్ళ రమేష్ జన్మదిన వేడుకలను శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడారు. రమేష్ రానున్న రోజుల్లో ఎన్నో ఉన్నతమైన పదవులు పొంది ప్రజాసేవ చేయాలన్నారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి,పోతు భాస్కర్, కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు, మండల పార్టీల అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, తుమూల సురేష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసుదేవరావు, నాయకులు పంతంగి దశరథ, తన్వీర్, పిండిగ నవీన్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాదాసు యేసు రత్నం,జిలేంద్ర,చింతిరాల ప్రకాష్, రమాదేవి, చింతిరాల శ్రీను, చింతిరాల సూరిబాబు,ఉపేంద్ర ఉన్నారు.కార్యక్రమంలో సురేందర్, శ్రీను, నరేందర్‌రెడ్డి, శ్యాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం నిరంతర కృషి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** నల్లగొండ పార్లమెంట్ ఇండియా కూటమి బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మున్సిపల్ పరిధిలోని 38వ వార్డులో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గండూరి రాధికరమేష్‌లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పందరోజుల్లోనే అమలు చేసిన ఘతన కాంగ్రెస్ పార్టీదన్నారు. గ్యారంటీలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఫసి, కొత్వాల సురేందర్, నిమ్మల ప్రభాకర్, తాటి శ్రవణ్, బూర సైదులు, బొల్లోజుఉ కృష్ణయ్య, వాడపల్లి గోపి, వట్టే శ్రీను, వెంకన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యం కావాలి



**ప్రజా పక్షం/సూర్యాపేట టౌన్:** పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు నల్లగొండ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకు కృషి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్‌టియు రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వెంపటి గురుజీలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ దేశంలో విపత్కర పరిస్థితుల్లో రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. అలాంటి బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## సైదిరెడ్డి కోసం..



**ప్రజాపక్షం/చింతలపాలెం:** నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు కాటేబోయిన లింగరాజు, మామిడి వెంకటేష్, కిషోర్, రామారావు,వెంకటేశ్వరరెడ్డి,కార్యకర్తలుపాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ రూరల్:** నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్నికాంక్షిస్తూమండలంలోని లక్కవరంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు చివరరోజైన శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయా పార్టీల నాయకులు ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని హస్తం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కూలీలను కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం వలన అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు.గత పదేళ్ల బిజెపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవయ్యారని, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు ఓటు రూపంలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చవగాని సైదులుగౌడ్, మాజీ సర్పంచ్ చామకూరి గురుపాదం,కాశమ్మ,మాజీ వార్డు మెంబర్ మేరిగ రామయ్య, నాగార్జునసాగర్, కాసారపు సతీష్ , జార్జి, సుదర్శన్, సీతయ్య, సంసోన్, నరసింహారావు, అరవిందు, సైదులు, శాంతయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ కార్యదర్శిగా పంతంగి సాలయ్య



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** సూర్యాపేట పట్టణ బిజెపి కార్యదర్శిగా పంతంగి సాలయ్యను నియమించినట్లు శనివారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాలయ్య మాట్లాడుతూ పట్టణంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో పట్టణ కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు, జిల్లా, పట్టణ కమిటీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపిటిసి ప్రచారం

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకై ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల నాయకులు క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బిఆర్ఎస్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ క్యాంపు



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ని 9రోజుల సమ్మర్ క్యాంపు శనివారం విజయవంతంగా ముగిసినట్లు జెవివి నాయకులు జెవివి కో ఆర్డినేటర్ జాఫర్, జెవివి నాయకులు పుప్పాల కృష్ణమూర్తి ,డిఎన్ స్వామిలు తెలిపారు. 5వ తగరతి నుండి 9 వ తరగతి చదువుతున్న 60 మంది బాలబాలికలు సమ్మర్ క్యాంపు ద్వారా వివిధ పోటీలలో శిక్షణ పొందారన్నారు. డాక్టర్ సుబ్బారావు, అభిరామ్ పాల్గొని విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతం విద్యార్థులకు పెన్నులు, డ్రాయింగ్ షీట్స్ అందచేశారు. విద్యార్థులను అభినందించారు. ఎంఈవో సలీం షరీఫ్, ఏలూరి శేషబ్రహ్మం, జానకిరామయ్య, రమేష్, రాజశేఖర్, దుర్గాప్రసాద్,హనుమంతరావు, రామనర్సయ్య, బడుగుల సైదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**ప్రజాపక్షం/పాలకవీడు:** నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మండలంలోని కల్మెటతండాలో కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు ఇవిఎం నమూనాతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు, జడ్‌పిటిసి మాలోతు బుజ్జిమోతీల్‌నాయక్, ఎంపిటిసి విజయవెంకటి ఉన్నారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్: పార్లమెంట్ ఎన్నికల ఈవిఎంలు భద్రపరిచే గోదాముల్లో స్ట్రాంగ్ రూమ్‌ను సూర్యాపేట జిల్లా జిల్లా కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. సూర్యాపేట జిల్లాకు సంబంధించి ఈవిఎంల భద్రత, సిసి కెమెరాలు, ఇతర ఏర్పాట్లను జిల్లా రిటర్నింగ్ అధికారులతో సమీక్షా నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పూర్తయిన తరువాత పోలైన ఈవీఎంలను 14వ తేదీ మధ్యరాత్రి ఒంటిగంట వరకు నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లిలో ఏర్పాటు చేసిన ఈవిఎం గోదాం స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ పార్లమెంట్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఆర్డీవోలను ఆదేశించారు.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శనివారం ఆయన నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్‌కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో పోలింగ్ సిబ్బందికి సంబంధించి నిర్వహించిన ర్యాండమైజేషన్ కార్యక్రమానికి హాజయ్యారు. అనంతరం నల్లగొండ సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఏర్పాటు చేసిన ఈవిఎంలు భద్రపరిచే స్ట్రాంగ్‌రూమును తనిఖీ చేశారు. సూర్యాపేట జిల్లాకు సంబంధించి పోలైన ఈవిఎంలను అనిశెట్టి దుప్పలపల్లి తీసుకొస్తున్నందున వాటిని భద్రపరిచేందుకు చేసిన ఏర్పాట్లను, స్ట్రాంగ్ రూమ్‌లోని ర్యాక్‌లనుపరిశీలించారు. అనంతరం కోదాడ, హుజూర్‌నగర్ ఆర్డీవోలు, పార్లమెంట్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సూర్యాపేట జిల్లాకు సంబంధించిన ఈవిఎంల భద్రతపై సమీక్షించారు. పోలైన ఈవిఎంలను 14వ తేదీ మధ్యరాత్రి ఒంటిగంట వరుక అనిశెట్టి దుప్పలపల్లిలోని స్ట్రాంగ్‌రూమ్‌కు తీసుకురావాలని, ఈవీఎంలను తరలించే అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సూర్యాపేట ఆర్డీవో, ఏఆరోవో వేణు మాధవ్, హుజూర్‌నగర్ ఆర్డీవో ఏఆర్‌వో శ్రీనివాస్, కోదాడ ఆర్డీవో ఎఆర్‌ఈవో సూర్యనారాయణ, నల్లగొండ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరక్టర్ శ్రీనివాస్, తదితరులున్నారు.

## పటేల్ రమేష్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి భవిష్యత్‌లో సముచిత స్థానం లభిస్తుందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేటలోని రమేష్‌రెడ్డి నివాసంలో చీదెళ్ల బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి గుర్రం అమృతారెడ్డి, పోట్లపాడు మాజీ బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సూది రెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీసర్పంచ్ శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సుమారు 500 మంది బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పటేల్ రమేష్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 14 నుండి 15 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని, ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో బిఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: భువనగిరి పట్టణ కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయమైనట్లేనని ఈ ర్యాలీ చూస్తే అర్థమవుతుందన్నారు. భువనగిరి మాజీ శాసనసభ సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, సుదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, జడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయన అంజనేయులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, భువనగిరి జడ్పీటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు తొట్ల స్వామి యాదవ్, భువనగిరి పట్టణ అధ్యక్షులు ఎ.వి కిరణ్, భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ కౌన్సిలర్‌లు, సింగిల్ విండో చైర్మన్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన లయన్స్‌క్లబ్ కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/నేరేడుచర్ల: నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం పట్టణంలోని మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిస్ట్రిక్ చైర్‌పర్సన్ బట్టు మధు ఎన్నిక అధికారిగా వ్యవహరించారు. 2024/2025 సంవత్సరానికి లయన్స్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి,కోశాధికారితో పాటు ఉపాధ్యక్షులు, గ్యాట్ సభ్యులందరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.లయన్స్‌క్లబ్ నూతనఅధ్యక్షునిగా జిలకర రామస్వామి, ప్రధానకార్యదర్శిగా గుండెడ్డి సైదిరెడ్డి, కోశాధికారిగా షేక్ యూసూఫ్‌లను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా గుండా సత్యనారాయణ, కర్రి సూర్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు నియమితులయ్యారు. గ్లోబల్ యాక్షన్ టీం సభ్యులుగా చిత్రం విశ్వనాథం, యారవ సురేష్, నీల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకర క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్, లింగబోయిన రామకృష్ణ, వల్లూరు శ్రీనివాసరావు, సైదులు, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, చిలకరాజు శ్రీను, భువనగిరి అంజయ్య, గోళ్ల సుధాకర్, గంట రంగారెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు కాలం చెల్లింది



ప్రజాపక్షం/గరిడేపల్లి: సిపిఐ బలపర్చిన నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి,దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడానికి బాటలు వేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కటికం రమేష్‌లు పిలుపునిచ్చారు.పార్లమెంట్ ఎన్నికల చివరిరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పొనుగోడు గ్రామంలో సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేసి హస్తం గుర్తుపై ఓటువేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసిందన్నారు. త్వరలో రైతులు రుణమాఫీ, మహిళలకు ప్రతినెల రూ.2500ల నగదు అందించనున్నదని తెలిపారు.రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కు కాలం చెల్లిందని, మతోన్మాద బిజెపితో దేశానికి ప్రమాదకరమన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికం లక్ష్మీనారాయణ,ఎంపిటిసి మేళ్లచెర్వు వెంకటరమణ,నేలపట్ల వెంకటేశ్వర్లు, బత్తిని రాంబాబు, వనపర్తి గురవయ్య, సైదులు, కటికం గోపయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యద్ద అంజిరెడ్డి,రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా కనకయ్య, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి వేశాల ఆంజనేయులు, సిపిఎం నాయకులు మండవ సైదులు, వెంటపప్పయ్య, నందిపాటి మట్టయ్య, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలులో విఫలం

ప్రజాపక్షం/గరిడేపల్లి: బిఆర్‌ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మండలంలోని పొనుగోడు గ్రామంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చామకూరి అంజిగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ మండల అధికార రామ్‌సైదులు, అంజిగౌడ్‌లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గళం బలం ఆత్మస్థైర్యం సిఎం కేసీఆర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకిచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి మరోసారి అబద్ధపు మాటలతో తెలంగాణ ప్రజలను మభ్య పెడుతూ ఎంపి ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని తన ప్రాబల్యం పెంచుకుని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎంపి అభ్యర్థి కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవనున్నారని వారు ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎంపిటిసి2 రామ్‌మల్లమ్మ, జోగు అరవిందరెడ్డి, గంగ్ర సైదిరెడ్డి, ఏపూరి వినోద్, నందిపాటి సత్తయ్య, ఏసిరెడ్డి నాగిరెడ్డి, చందా సైదిరెడ్డి, గుడిపూరి శోభన్‌బాబు, చామకూరి వీరబాబు, గోపి, వేణు,సందీప్, కుర్రి వెంకన్న, రామ్‌మధు,అరవిందు,మల్లికంటి చిన్ననారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం

ప్రజాపక్షం/ఆలేరు : పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఓటర్లు ఆశీర్వదించినట్లయితే ఆలేరు నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్న రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు నియోజకవర్గంలో శర్బనాపురం, ఇక్కుర్తి మాటూరు, పెద్ద బావి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలోమాట్లాడారు. ఒక్కసారి అవకాశం ఇస్తే ఆలేరు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాకుండా కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఈ ప్రాంతం అంతా అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. అందుకు చామల కిరణ్‌కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్‌లు శ్రీహరి, సిద్ధులు, మహిళా మండల అధ్యక్షురాలు రూబీన్, గ్రామశాఖ అధ్యక్షులు బుగ్గ నరేష్, మల్లయ్య, లక్ష్మారెడ్డి, నాయకులు పరశురాములు, యేసయ్య, కిషోర్, సారయ్య, కారే స్వప్న, శైలజ, ఉమా, స్వప్న, తులసి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్: జిల్లాలో ఈనెల 13న పోలింగ్ నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జిల్లా అంతట పకడ్బంది చర్యలు చేపట్టామని, ఈనెల 13న ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు పార్లమెంట్ పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం ఆరు గంటల లోపు పోలింగ్ కేంద్రం పరిధిలోనికి వచ్చిన వాళ్లకి టోకెన్లు ఇచ్చి ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 229 ఉన్నాయని, అలాగే 12 రూట్లలో 123 సెక్టార్ అధికారులను నియమించామని తెలిపారు. యువ ఓటర్లు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ బందోబస్తు నడుమ ఈవీఎంలను తరలించనున్నట్లు తెలిపారు.

## అన్ని వర్గాలకు అధికారం రావాలి

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: అన్ని వర్గాలకు అధికారం రావాలంటే ఉంగరం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని బిఆర్‌ఎస్‌పి స్టేట్ చీఫ్ పుట్ట పద్మారావు అన్నారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ అన్ని వర్గాలకు అధికారం, అవినీతి లేని రాజ్యం రావాలంటే బహుజన రాజ్యం ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. ఆ బహుజన రాజ్యం బహుజన రిపబ్లిక్ సోషలిస్ట్ పార్టీ వల్లే సాధ్యమవుతుందని తెలిపారు. బహుజన మేధావులు, యువత, కార్మిక, కర్షక వర్గాలన్ని ఏకమై ఉంగరం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎంపి అభ్యర్థి కదిరే కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచ జ్ఞాని అంబేద్కర్, మహాత్మా పూలే, సాహూ మహరాజ్ లాంటి మహనీయుల స్ఫూర్తి తో ఉచిత విద్య, ఉచిత వైద్యం, రాజ్యాంగ పరిరక్షణ, బీసీ రిజర్వేషన్లు, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, భువనగిరి పార్లమెంటును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శిరిపంగి నర్సింహ, మల్లయ్య చారి, దాసు, నాగేశ్వర్ పాల్గొన్నారు.

## హామీలు అమలు చేస్తాం



ప్రజాపక్షం/ రామన్నపేట: భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేపట్టారు. శనివారం పట్టణంలోని బీసీ కాలనీ, కురుమవాడ, వడ్డెరవాడ, మేర వాడ, గౌండ్లవాడ, ఎస్సీకాలనీ, క్రిస్టియన్‌కాలనీలో కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. పలువురు మాట్లాడుతూ ప్రతి హామీని కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రామన్నపేటను తిరిగి నియోజకవర్గంగా చేస్తామని హామీఇచ్చామన్నారు.ఇప్పటికే ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఆరోగ్య శ్రీ రూ.10లక్షలు, ఆగస్టు 15నాటికి రూ.2లక్షల రుణ మాఫీచేస్తామన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ శిరీషపృథ్వీరాజ్, ఎంపీటీసీలు మహమ్మద్ రేహాన్, వనం హర్షిణి, పీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, జెల్లా వెంకటేశం, మహమ్మద్ నాసర్, సాల్వేరు లింగం, మీర్జా బషీర్, అక్రమ్, వెంకటేశం,లక్ష్మ ణ్,అబ్రహాంకుమార్,సుధాకర్,గురుకుశివ, మేడి శంకరయ్య, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, గోదాసు శ్రీను, సంతోష్ కుమార్,రిజ్వాన్, రవీందర్, అజార్, మహేష్, స్వామి ఉన్నారు.

# బిజెపి వల్లే సంక్షేమ ఫలాలు అందుతున్నాయి

బూర నర్సయ్యను గెలిపించాలి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** భారత జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణంలో ప్రచారం చివరి రోజు కావడం భాగంగా గుండ్లపల్లిదుర్గమ్మ గుడి నుండి యాదగిరిపల్లి వరకు మెయిన్ రోడ్‌లో సుమారు 200 మంది కార్యకర్తలు భారీగా ఎత్తున ప్రచారం నిర్వహించారు పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టణంలో ప్రచారం నిర్వహించారు. మన ప్రియతమ ప్రధానమంత్రి అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ భువనగిరి శ్యాంసుందర్ పట్టణ ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్, బోడ రాధ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జెల్లా భాను, కార్యదర్శులు జంపాల శ్రీను, దొమ్మట ప్రభాకర్, నల్లవాసు దేవరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు బుచ్చిబాబు బిజెవైఎం పట్టణ ఉపాధ్యక్షులు వాల్మీకి అజయ్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు రంగా రేఖ, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి పలుగుల సురేష్, ఆకుల దేవేందర్ బెలిదే అశోక్, నెమ్మోజు నరేష్, జి నరేష్ , కడునూరి నవీన్, రంగసత్యం జగిని నవీన్ ,బొమ్మగాని రాజమణి, గుర్రం వసంత ,జవహర్ ,సందశివ ,శరత్ రెడ్డి ,కాలూరి విజయ్ ,బొజ్జ శివ , గోపాల ప్రవీణ , దొమ్మట నరేష్ , గోగికర్ శివ, శ్రీను ,ఎరుకల చైతన్య ,సంద ప్రవీణ్ ,కర్రే శ్యామ్ ,సుధగని శివ, శ్రీనివాస్,అలేటి కర్ణ ,గడ్డమీది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బర్ల చంద్రయ్య, కర్రె బుగ్గమ్మలు ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఇరువురు మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయం అందచేస్తానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పున్నా వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్‌రెడ్డి, మత్స్య కార్మిక సంఘం ఛైర్మన్ కర్రి రమేష్, పెద్ద నరేందర్ రెడ్డి, రాపోలు ఎల్లయ్య, వరికుప్పల కాశీరాం, భాస్కర్, మాదారి సుదర్శన్‌రావు, చెవ్వ రవి, తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడల ప్రచారం



**ప్రజాపక్షం/ఆలేరు :** సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ గెలుపు కోసం వాడవాడనా శనివారం సిపిఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, పరశురాములు రవి, ప్రవీణ్, శ్రీనివాసరాజు, స్వామి, జానమ్మ, పూలమ్మ, నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఓటర్లే కీలకం

**ప్రజాపక్షం/ఆలేరు :** బిజెపి పార్టీకి మహిళా ఓటర్లే కీలకమని మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు చింతకింది కీర్తన అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని 180వ బూతులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షురాలు రచ్చ శైలజ,ధరణి,శోభ,స్వప్న, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేష్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి టిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆలేరు పార్టీ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో ఆరో వార్డులో ఇంటింటికి టిఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింలు అధ్యక్షులు బాలయ్య, రైతుబంధు అధ్యక్షులు కూల వెంకటేష్, యూత్ అధ్యక్షులు మహేష్, శ్రీశైలం, చందు, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్‌తోనే సామాజిక న్యాయం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** రాష్ట్రంలో ధర్మ సమాజ్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని పార్టీ మండల అధ్యక్షులు సందెల మహేష్ మహారాజ్ అన్నారు. శనివారం ధర్మ సమాజ్ పార్టీ ఎంపి అభ్యర్థి కొంగరి లింగస్వామి చెప్పుల గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మండలంలోని రాఘవపురం, రుద్రవెల్లి గ్రామాల్లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల్లో మార్పులు రావాలంటే ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి లింగస్వామిని గెలిపించాలని తెలిపారు. మండల నాయకులు శ్రీకాంత్ మహారాజ్, సంజీవ మహారాజ్, నరేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల దాడితో తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని బోగారం గ్రామంలో ప్రజలు పనుల నిమిత్తం తమ ఇంటిం నుంచి వ్యవసాయ బావుల వద్దకు సద్ది తీసుకోని వెళ్లడానికి కూడా జంకుతున్నారు. జీవన పోరాటంలో భాగంగా నిత్యావసర వస్తువులు అవసరం ఉండి కిరాణ షాపులకు వెళ్లినా వెండడించి ప్రజలపైకి దూకి గాయాలపాలు చేస్తున్నాయి. ఎక్కడ చూసినా కోతుల బెడదతో బయటకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఇంటి పైకప్పు పెంకుటిల్లును ధ్వంసం చేస్తున్నాయి. చిన్నపిల్లలు ఆరుబయట ఆడుకుంటున్న సమయంలో వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. ఒక వైపు కోతుల బెడద, ఎటు చూసినా ప్రాణభయమే, వృద్ధుల నుంచి చిన్న పిల్లల వరకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోని జీవనం గడుపుతున్నారు. ఈ విషయమై పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామానికి చెందిన గంట్ల వజ్రమ్మ, వనం నర్సమ్మ, మేడి సౌజన్య తదితర మహిళలపై కోతులు దాడి చేయగా గాయాలపాలయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో కోతల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో సిరిపాల సాలయ్య, దామోదర్ పరమేష్, యాదగిరి, రమేష్, ఎలమంద, అయోధ్యలు ఉన్నారు. కార్యక్రమంలో జినుకల ప్రభాకర్, గంగుల రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.జమీరొద్దిన్, ఎంపీటీసీ రేహాన్, గోదాసు పృధ్వీరాజ్, అక్రమ్, లింగం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు లాంఛనమే



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మోగించిన విజయ దుందుభి స్ఫూర్తితో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తనయుడు శ్రీరామ్ రెడ్డి అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఆయన జలాల్ పురం మెహర్ నగర్, హైదర్ పూర్ భీమనపల్లి, కనుముకుల, దోతి గూడెం, అంతమ్మ గూడెం గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడికెళ్లినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు విశేషంగా మద్దతు తెలుపుతూ గెలుపు లాంచనమే అన్నట్లుగా ఆశీర్వదిస్తున్నారని అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవ రెడ్డి,సామ మధుసూదన్ రెడ్డి, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహా రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి,జిల్మపల్లి సుదర్శన్, గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్ రెడ్డి,జగన్ రెడ్డి,ఆదిమూలం శ్రీనివాస్,రాజు రెడ్డి, దోతి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ బాలం మల్లేష్,శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ప్రచారం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేయాలని కోరుతూ నీర్నెముల గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్దకు బీజేపీ నాయకులు సుర్వ మల్లేశం, వినోద్‌కుమార్‌లు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించారు. ఉట్కూరి భిక్షపతి, కొమ్ము యాదయ్య ఉన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం ఖాయం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశం దగ్గర ఇండియా కూటమి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను అవలంబిస్తున్నదని పేదలను మరింత పేదలుగా మారుస్తున్నదని రోజు వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెరిగినాయని అన్నారు. చదువుకున్న యువకులకు ఏడాదికి రెండు కోట్ల కొలువులు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. 13వ తేదీన జరిగే సిపిఐ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ గ్రామ కార్యదర్శి సోమన ఐలయ్య, గ్రామ ఉపసర్పంచ్ విటల్, వెంకటేష్, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, కాంగ్రెస్ నాయకులు చల్ల పాండు, ఎర్ర చింటూ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతుల రాస్తారోకో

## పిఏసిఎస్ చైర్మన్ పై అవినీతి ఆరోపణలు

## అవినీతి నిరూపిస్తే ప్రాణత్యాగానికి సిద్ధమన్న చైర్మన్



**ప్రజాపక్షం/సంస్థాన్‌నారాయణపురం:** సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. నారాయణపురం పిఏసిఎస్ చైర్మన్ రైతుల వరి ధాన్యం, బ్యాంకుకు సంబంధించిన నిధుల విషయంలో, ఆరు నుండి ఏడు కోట్ల వరకు స్కామ్ చేశాడని ఆరోపించారు. పిఏసీఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు పెట్టి రైతుల నిధులను తీసుకొని బ్యాంకు నిధులను దుర్వినియోగం చేశాడని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో ఒక బస్తాకి మూడు కిలోల మీద కోత విధిస్తూ రైతులను మోసం చేశాడని మండిపడ్డారు. గత సంవత్సరం 4 వందల లారీల ధాన్యం కొనుగోలు చేశారని ఒక్కో లారీకి నాలుగు నుంచి ఆరు క్వింటాల అవినీతి జరుగుతుందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీనిపై ఫిర్యాదు చేయడంతో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరాడని దీంతో అతనిపై చర్యలు తీసుకోకుండా ఉపేక్షించవద్దని రైతులకు న్యాయం చేయాలని అఖిలపక్షం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జక్కడి ధన్వంత రెడ్డి, లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, జక్కడి యదిరెడ్డి, వడ్డేపల్లి రాములు, సూరపల్లి శివాజీ, బండమీది కిరణ్ , నీళ్ల లింగస్వామి, చంద్రశేఖర్, రాచకొండ గిరి, చిలువేరు శంకర్ పాల్గొన్నారు.

### అవినీతి నిరూపిస్తే ప్రాణత్యాగానికి సిద్ధం.. పిఏసిఎస్ చైర్మన్ జంగారెడ్డి

తాను అవినీతి చేసినట్లు నిరూపిస్తే ప్రాణత్యాగానికి సిద్ధమని నారాయణపురం పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి తెలిపారు. పార్టీ మారాననే తనపై ఆరోపణలు చేస్తున్నారని ఇదంతా ప్రతిపక్షాలు చేస్తున్న కుట్ర అని శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రైతుల సమక్షంలోనే వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రైతులంతా తన వెంటే ఉన్నారంటూ ప్రకటించారు.

# 50కిలోల బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండలంలోని తేర్యాలలో ఇటీవల మరణించిన బాజ అంజనేయులు కుటుంబానికి మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లంల సంజీవ రెడ్డి ఆర్థిక సాయం 50కేజీల బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఉపాధ్యక్షులు నల్ల యాదగిరి, చిన్నం రాములు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు మెట్టు పద్మారెడ్డి, చామల జైపాల్ రెడ్డి ,మంత్రి పాండు, తునికి ఉపేందర్, బాజ బాలకృష్ణ, చామల సాయిరెడ్డి ,మరాఠి మల్లయ్య, చిన్నం శ్రీశైలం, వాకిటి క్రిష్ణ,బీరకాయల క్రిష్ణ,శ్రీను, పరుషరములు, సోమయ్య, సాయిలు, రామచందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసి ప్రజాసామాన్ని పరిరక్షించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికలకు జరగనున్నపోలింగ్ లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని 80 నుండి 90 శాతం ఓట్లు పోలయ్యే విధంగా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ పిలుపునిచ్చారు. ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా శనివారం నల్లగొండ పట్టణంలోని ఎన్‌జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన క్యాండిల్ వాక్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కళ్యాణ్ కుమార్ దాస్ మాట్లాడుతూ నల్గొండపార్లమెంట్ నియోజకవర్గం మంచి శాంతి యుత వాతావరణం లో ఉన్న నియోజకవర్గమని, ఈ నియోజకవర్గంలో 61,000 మంది నూతన ఓటర్లు నమోదయ్యారని, అయితే గతంలో 61 నుండి 64 ఓటింగ్ నమోదైనట్టు తెలుస్తున్నదని ,అలాకాకుండా ఈనెల 13 న లోక సభకు జరగనున్న పోలింగ్ లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని 80 నుండి 90 శాతం పోలింగ్ అయ్యే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి ప్రజాసామాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ సీఈవో స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు ,కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ ,జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి ఇతర జిల్లా అధికారులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ,మహిళలు, తదితరులు ఈ క్యాండిల్ వాక్ లో పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డి గెలుపు కోసం..

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకై మండల బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చివరి రోజు అయిన శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కొండమల్లేపల్లి పట్టణంలో మాజీ వార్డు సభ్యులు, చెన్నారం గ్రామంలో బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసిరాం నాయక్, చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రావుల వెంకటయ్య ప్రచారం నిర్వహించారు.

# కాంగ్రెస్‌తోనే భువనగిరి అభివృద్ధి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామంలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న భువనగిరి పార్లమెంటులో చామలను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆయన గౌరవాన్ని పెంచేలా కృషి చేస్తామని తెలిపారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సుధాకర్ దుబ్బాక నరసింహ,లింగంపల్లి రాజు, జంగయ్య, లింగంపల్లి జలంధర్, మేకల యాదగిరి, దోటి రాజు, బిక్కు నాయక్, మేకల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందనీ బిఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలనీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆ పార్టీ నాయకుడు ముత్యాల మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం దేష్‌ముఖి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్రంలో 10ఏళ్ళు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమం, ఉపాధి విద్య వైద్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా సాధించిన ప్రగతిని చూసి ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఉద్యమ నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి ప్రజా సమస్యల పట్ల పోరాడే నాయకుడిగా రాణించి ప్రజాసేవ చేయడం కోసం ఎంపీగా బరిలో నిలబడ్డాడని ప్రజలంతా ఆశీర్వదించి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# బిజెపితోనే సామాజిక న్యాయం



**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధిః** దేశంలో రాజ్యాంగం బలపడి సామాజిక న్యాయం జరగాలంటే బిజెపి తోనే సాధ్యమవుతుందని తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నమలై అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్క కుటుంబమే దోచుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక కుటుంబాలు దోచుకుంటున్నాయని విమర్శించారు. శనివారం నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ సూర్యాపేటలో నిర్వహించిన భారీ రోడ్‌షో కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. నల్లగొండ బిజెపి అభ్యర్థి సైదిరెడ్డి మంచి అభ్యర్థి అని తన గెలుపు కోసం తాను ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ఒక్కటే నెరవేర్చిందన్నారు. ఎంపి స్థానాలు గెలిచిన పులు జరగవన్నారు. బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపిస్తే పార్లమెంట్ నియోజకవర్గానికి 4వేల కోట్ల నిధులు వస్తాయని,50వేల ఉద్యోగాలు యువతకు దక్కుతాయని చెప్పారు. పుడ్ ప్రాసెసింగ్ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లతో ఉపాధి దొరుకుతుందన్నారు. దేశ ప్రధానిగా మోదీ కావాలంటే నల్లగొండ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి, తమిళనాడు బిజెపిఇంచార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేయాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ సెక్రటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య ఓటర్లను కోరారు. శనివారం ఆలేరు మండలం శరాజిపేట గ్రామంలో ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. తొందర్లోనే రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని అందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి మల్లేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కాంతి మహేందర్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్, జిల్లా నాయకులు మొరిగాడి అశోక్, దూడల శ్రీధర్, పసుపుల సురేష్, కడారి బాలయ్య, జల్లి నరసింహులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన చాట్ల కిరణ్ రెండు వారాల క్రితం బైక్ పై నుండి కింద పడి లివర్ డ్యామేజ్ కావడంతో ఆపరేషన్ చేయడానికి రూ. పది లక్షల అవుతాయని హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ కామినేని వైద్యులు చెప్పడంతో సమాచారం తెలుసుకున్న చిత్రియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు పిసిసి సభ్యులు జాల నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలు శుక్రవారం కామినేని ఆసుపత్రికి వెళ్ళి చాట్ల కిరణ్ పరిస్థితిని గురించి వైద్యులను ఆరా తీసి తక్షణమే చికిత్స నిమిత్తం రూ. 2లక్షల 50వేల లను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. చాట్ల కిరణ్ తల్లితండ్రులు చాట్ల రాంబాబు సరితలు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నిరుపేద కుటుంబ కావడంతో వారి కుటుంబానికి అండగా ఉంటామని జాల నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రూ. 2లక్షల 50వేలు ఆర్థిక సాయం చేసిన జాల బ్రదర్స్‌ను కిరణ్ తల్లితండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుమారుడు పదవ తరగతిలో పాస్ అయ్యాడనే సంతోషం ఎక్కువ సేపు లేదని ఇంతలోనే ప్రమాదం జరిగిందని కిరణ్ తల్లితండ్రులు విలపించారు.